REGD. NO. H- NL. 18 | 12 పేజీలు 75 పైసలు | 28-5-1982 శుక్రవారం

రామా స్టీల్ ట్రేడర్స్
[హెూల్ సేల్ ఇనుప వ్యాపారులు]
సిమ్లా హెూటల్ వద్ద-నెల్లూరు-3
ఫోన్: 5717, 5108, రెసి: 4214
మావద్ద కార్ స్టీల్ రౌండ్లు, యాంగిల్లు, పట్టాలు మరియు అన్ని రకముల ఇనుప సామానులు హెూల్ సేల్ గా సరసమైన ధరలకు లభించును వెంటనే సంప్రదించండి.

జమీన్ రైతు
స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 53 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 21

హాగనుచించే వస్త్రాలకు సాటిలేని వస్త్రాలయం
VIMAL
ఆథరైజ్డ్ షో రూమ్
విమల్ శిల్క్ హౌస్
కాపువీధి - నెల్లూరు-1
ఫోన్ : 5420

# జి. ప. అధ్యక్షతా-శాసన సభ్యత్వమా?

హైదరాబాదు లేఖ

ప్రభుత్వం మారింది: పరిస్థితులు మారాయి. అంజయ్య హయాంలో కొందరు శాసనసభ్యులు జిల్లా పరిషత్ అధ్యక్షులయ్యారు. అటు శాసనసభ్యత్వం ఇటు జిల్లాపరిషత్ అధ్యక్షపదవి-రెండూ వెరొకవంకన పెట్టుకోడానికి అప్పటి ముఖ్యమంత్రి టి అంజయ్య వారికి అనుమతి యిచ్చారు. అందుకు ఒక ఆర్డినెన్స్ కూడా తెచ్చారు. అప్పటినుంచి ఆరునెలలకొకసారి ఈ అవకాశాన్ని పొడిగిస్తూ వస్తున్నారు.

గడువుముగుస్తుంది ఇక ఈ గడువును పొడిగించే వుద్దేశంలో ప్రభుత్వంవున్నట్టు లేదు. పంచాయతీరాజ్ మంత్రి నల్లా రామభూపాలరెడ్డి ఈవిషయంలో బహిరంగ ప్రకటనచేశారుకూడా. ప్రభుత్వ నిర్ణయం ఇదేఅయితే, తాము శాసనసభ్యత్వాన్నే కోరుకుంటామని యిప్పటికే కొందరు జిల్లాపరిషత్ అధ్యక్షులు స్పష్టంచేశారు. వీరిలోరంగారెడ్డి జిల్లాపరిషత్ అధ్యక్షుడు ఎ. జి. కృష్ణ, మెదక్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు ఆర్. ముత్యంరెడ్డి, కర్నూలు వెరె పెద్దగా అధికారాలులేని జిల్లాపరిషత్ అధ్యక్షపదవినే నమ్ముకుని, శాసనసభలో కూర్చునే అవకాశాన్ని వదలుకోవడం కొందరికి కష్టంగావుంది. అయితే త్వరలో ఎన్నికలు రాబోతున్నందున ఇంకా నాలుగేళ్ల వ్యవధివున్న జిల్లాపరిషత్ ను అంటిపెట్టుకొనివుండడం శ్రేయస్కరమని, జిల్లాలో కొంతపట్టు సాధించవచ్చునని కొందరు భావిస్తున్నారు.

ఎ. జి. కృష్ణలాంటివారు నచ్చిన ఒక నిర్ణయం చేసుకోవడం కష్టంకాదు. రంగా పట్టుతగ్గింది. కాబట్టి ఆయనకు ఇప్పుడు శాసనమండలి సభ్యత్వమే మేలు అనిపిస్తున్నదని చెబుతున్నారు. ఒకవేళ శాసనసభ్యులుగా వున్న 9 మంది జిల్లా పరిషత్ అధ్యక్షులుకూడా, తాము శాసన సభ్యులుగానే వుంటామనిచెబితే, 9 జిల్లా పరిషత్ లకు తిరిగి ఎన్నిక జరపవలసి వుంటుంది. అది మరింత అనక్తిదాయ

—కారవ 12 వ పేజీలో

## జి. ప. అధ్యక్షులుగావున్న 9 మంది శాసనసభ్యులకు విషమ పరీక్ష! ముగ్గురు శాసనసభ్యత్వాన్ని కోరుకుంటున్నారు - మిగిలిన ఆర్గురు ఎటూ తేల్చుకోలేదు! వారు కూడా శాసనసభ్యత్వమే కోరితే, రాష్ట్ర రాజకీయాలు రసకందాయంలో పడతాయి!

ఇప్పుడు వెంకట్రామ్ ప్రభుత్వం వచ్చింది. అంజయ్య హయాంలో అంతగా మాట చెల్లుబడికాని మంత్రులున్నారు. వారిలో కొందరు ఇప్పుడు ముఖ్యమంత్రికి సన్నిహితులు; అప్పటికక్ష యిప్పుడు తీర్చుకోడానికి ప్రయత్నిస్తున్నారు. రెండు పదవులలో కొనసాగే అవకాశం వీరికి యివ్వరాదని కొందరు మంత్రులు గట్టిగా వాదిస్తున్నారు. ఈసారైనా అవకాశం తమదగ్గరికి వస్తుందేమోనని వారిఆశ.

జూన్ ఆరవతేదితో జిల్లా పరిషత్ అధ్యక్షులు, రెండుపదవులలో కొనసాగే జిల్లాపరిషత్ అధ్యక్షుడు కె. ఇ. కృష్ణమూర్తి వున్నారు. శాసనసభ్యులుగాకూడా వున్న మిగతా ఆరుగురు జిల్లాపరిషత్ అధ్యక్షులు జి. శ్రీరాములునాయుడు (శ్రీకాకుళం). కొమ్మూరు అప్పడుదొర (విజయనగరం). ద్రోణంరాజు సత్యనారాయణ (విశాఖపట్నం). పంతం పద్మనాభం (తూర్పుగోదావరి). చిన్నమనేని కోటేశ్వరరావు (కృష్ణ). గులాం సందాని (నిజామాబాదు). ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో ఇంకా స్పష్టంగా తెలియదు కాని, ఇది వీరికి విషమపరీక్షే. ఇదివరకటి రెడ్డి జిల్లాలో హేమాహేమీలు వున్నారు. అటు మంత్రి మాణిక్యరావు ఇటు మాజీ మంత్రి కె. ప్రభాకరరెడ్డి-ఇక మాజీముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ప్రాబల్యం చెప్పనవసరంలేదు తనమాటచెల్లదు జిల్లాలో నెగ్గదని కృష్ణకు తెలుసు. అందువల్ల ఆయన ముఖ్యమంత్రి అడిగినవెంటనే తాము జిల్లాపరిషత్ అధ్యక్షపదవినే వదులుకుంటామని తక్షణమని చెప్పాడు.

అదేవిధంగా మంత్రిపదవిని వదులుకుని కర్నూలుజిల్లాపై ఆధిపత్యంకోసం వెళ్ళిన కె. ఇ. కృష్ణమూర్తి వాస్తవం తెలుసుకోవడానికి ఎంతోకాలం పట్టలేదు. కర్నూలుజిల్లా మొత్తం రాజకీయాలమధ్య జిల్లాపరిషత్ ద్వారా తాను చేయగలిగింది చాలా స్వల్పమని ఆయనకు అనుభవం వచ్చింది. ఆయనకు ఎంత త్వరగావీలైతే అంత త్వరగా దానినుంచి బయటపడదామనివుంది. మంత్రివర్గ విస్తరణ జరిగితే, వెనుకబడినతరగతుల ప్రతినిధిగా కర్నూలుజిల్లానుంచి తనకు ప్రాతినిధ్యం లభిస్తుందన్న ఆశ ఆయనకు లేకపోలేదు. కృష్ణమూర్తికి ముఖ్యమంత్రితో ఇదివరకటి నుంచే స్నేహసంబంధాలున్నాయి.

అంజయ్య విశ్వాసంతో ముత్యం రెడ్డికి మెదక్ జిల్లా రాజకీయాలపై

జమీన్ రైతు
ఏజెంట్లు కావలెను
ఆత్మకూరు, విడవలూరు, సోమశిల, కలువాయి లలో తమ స్వంతబాధ్యతపై 'జమీన్ రైతు' అమ్ముటకు డిపాజిట్ ఇట్టగల ఏజెంట్లు కావలెను.
మేనేజరు
జమీన్ రైతు - నెల్లూరు.

Weston TV
కలర్ మరియు బ్లాక్ అండ్ వైట్ టివి



36-51-61 సెం. మీ. స్క్రీను గల టివి
ఆధునిక కలర్ ఐ. సి. లు ముఖ్య భాగాలన్నీ విదేశాలనుండి దిగుమతి చేసుకోబడినవి.
— నెల్లూరు జిల్లాకు అధీకృత డీలర్లు —
వినయ్ ఎలక్ట్రానిక్స్
నెల్లూరు-524003 - ఆర్.టి.సి. బస్టాండ్ వద్ద
ఆధునిక సాంకేతిక శిక్షణ పొందినవారిచే టెలివిజన్ సర్వీసింగ్ చేయబడును.
తేలిక వాయిదాలపై టెలివిజన్ స్కీమ్
నెలకు రూ. 185/- ల 30 నెలలు
75 మంది సభ్యులు 15 లక్కీ ప్రైజులు



Infant Jesus
PUBLIC SCHOOL
DARGAMITTA-NELLORE-524003
OPENING 9-6-82
*LKG to 6th Class*
PHONES
4230
4644

## అమెరికాలో ఉన్నతస్థాయికి ఎదిగిన నెల్లూరు ఇంజినీరు శివప్రసాద్ రెడ్డి

ఉద్యోగార్థులై విదేశాలకువెళ్ళే వన ఇంజినీరింగ్ పట్టభద్రులు అక్కడ ఎంత గొప్పగా రాణించి, దబ్బుతోపాటు ఖ్యాతి కూడా రెండుచేతులా ఆర్జించి, ఉన్నత స్థితికి వస్తున్నారో శ్రీ కె. శివప్రసాద్ రెడ్డి ఒకటక్కని ఉదాహరణ.

లెదర్ గూడ్స్ (చర్మవస్తువులని తర్జుమాచేయబోతే ఏమిటో అలవరించి నట్లుంటుంది!) తయారీలో ప్రపంచ ప్రఖ్యాతినార్జించిన ఒల్వెరైన్ కంపెనీ (Wolverine Company) లో పదేళ్ళక్రితం ఒక సాధారణ ఉద్యోగిగా చేరి, ఈనాడు దానికాతను మేనేజింగు డైరెక్టర్ య్యేంత ఎత్తుకు ఎదిగాడంటే, అది ప్రసాద్ మేధోనైశిత్యానికి, నిరంతర కృషికి తగిన బహుమతే!

### ఏదేశమేగినా

శివప్రసాద్ రెడ్డి ఇంజనీర్ కుటుంబానికి చెందినవాడు. ఆయన తండ్రి కీ॥శే॥ కాటంరెడ్డి లక్ష్మారెడ్డి వనజిల్లాలో ఇంజినీర్‌గా సుప్రసిద్ధుడు. పి డబ్ల్యు. డి. లో ఎగ్జిక్యూటివ్‌ఇంజనీర్‌గా ఆయన గండాయి వనంలో తులసిమొక్కఅనిపించుకున్నారు. అంత నిజాయితీపరుడైన అధికారి ఆ శాఖలో వుండటం ఎవరికి కన్నుకుట్టిందో యేమో, ఎంతో ఉన్నతపదవులందుకో వలసిన లక్ష్మారెడ్డి హృద్రోగంతో హఠాత్తుగా అకాలంగా మరణించారు. ముత్యాల వంటి ఆయనముగ్గురుకుమారుల్లో ప్రసాద్ పెద్దవాడు- 1946 లో పుట్టాడు. ప్రాథమికవిద్య నెల్లూరు వి ఆర్. హైస్కూలు, కందుకూరు, వినుకొండ హైస్కూళ్ళలో సాగింది. విజయవాడ



లయోలాకాలేజిలో పి.యు.సి- ఆంధ్ర విశ్వవిద్యాలయానికంతటికీ ద్వితీయుడుగా ఉత్తీర్ణుడయ్యాడు. తర్వాత కాకినాడ ఇంజినీరింగ్‌కాలేజిలో బి.ఇ (మెకానికల్) 1966 లో పట్టభద్రుడయ్యాడు.

ఇంజినీరింగ్ పట్టభద్రులను వొట్టుపెట్టి పిల్చి ఉద్యోగాలిస్తున్న ఆరోజుల్లో ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వంలో చేరాడు: నాగార్జునసాగర్‌లో జూనియర్ ఇంజనీరయ్యాడు. ఐతే ప్రసాద్ వంటి వ్యక్తిత్వం వున్నవాళ్ళకు ఈ ఉద్యోగాలు ఇరుకుగా కనిపిస్తాయి. అందువల్లనే రెండేళ్ళకే ఆయన ఆ ఉద్యోగానికి రాజీనామాగోకేసి, హైదరాబాద్‌లో రిపబ్లిక్ ఫోర్జ్ అనే పెద్ద పారిశ్రామిక సంస్థలో చేరాడు. ఐతే అదీ ప్రసాద్ కు నచ్చలేదు. ఎలిమెంటరీలో తటికెలో పై అంతస్థు వందకో

—రాగవ 8 పేజీలో

# చైనాతో మనకు అసలు సమస్య ఆసియాలో నీవానేనా అన్నది!

★ ★ చుండి జగన్నాథం ★ ★

మనవారు. చైనావారు కలిసి ఆలికుకు ఒకవిషయం తేల్చేకారు. సరిహద్దుల సమస్య ముఖ్యం- ఇతరసమస్యలుకూడా పరిష్కరించుకోవచ్చును- ఇదీ వారు పరిశోధించి తెలుసుకున్న విషయం.

చైనాలో జరిగే సంగతి సందర్భాలను మనం జాగ్రత్తగా పరిశీలిస్తూ, మనకు అలంకరిగే కృషిలో వెనకాడరాదు. చైనా కుటుంబనియంత్రణంచేసింది; ఒక్క బిడ్డతో తల్లిదండ్రులు తృప్తిపడుతున్నారు. దేశం కోసం, సమాజంకోసం. అభివృద్ధి తరగకుండా ఆటంకాలు ఆదేశంలో లేవారు. చక్కని పంచాయతీరాజ్యపు నమూనాను కమ్యూన్‌ద్వారా నెరవేర్చారు ఆదేశంలో.

మనకూ చైనాకూ మాటలతో కుదరదు. క్రియ కావలసివున్నది. మనదేశాన్ని మనం మనపంథాలో బలపరచుకుంటేనే, చైనా మనలను ఆదరిస్తుంది.

సరిహద్దులగొడవ చిల్లరసమస్య, అసలు సమస్య ఆసియాలో నీవా, నేనా అనేది.

చైనాను మొదట అమెరికా గుర్తించలేదు: చైనా బలపడి, రష్యాతో తలపడే టప్పటికి అమెరికా చైనాను గుర్తించింది; పొత్తుకలుపుకున్నది. ఐతే, అందువలన వీరాశించిన సౌకర్యాలుగానీ, వారాశించిన ధ్యేయాలుగానీ సమకూరలేదు. ఐనా పొత్తు పొత్తుగానేవున్నది.

రష్యాతో మనకు ప్రస్తుతం పేచీలేదు. ఉభయులం, కొన్ని కారణాలవలన ఒకరికొకరం కావలసివున్నాము. అందువలన మన రష్యా బాంధవ్యం కొనసాగుతూ వుంటుంది.

అది చైనాకు ఇష్టంవుండదు: ఐనప్పటికీ మనతో సఖ్యాన్ని చైనా కోరుతున్నది: కోరకపోతే మన రష్యా బాంధవ్యం పెరిగిపోతుంది.

o o o

మనం ఎటుపోతున్నాము అనే ప్రశ్న అందరినీ వేధిస్తున్నది. ఈ సమయంలో ఫ్రాన్సులో ఒక వెలుగుబాట కన్పిస్తున్నది. ఆసీమలోఇప్పుడునడిచేది మూడవవిప్లవం. మొదటిది సమానత్వం - సోదరభావం (భ్రాతృత్వం)- స్వేచ్ఛ అనే ప్రాతిపదికలపై జరిగింది, దానిప్రభావం జగద్విదితం.

ఆ తర్వాత రష్యాలో - 120 ఏండ్ల తర్వాత- ఒక గొప్పవిప్లవం జరిగింది. దానితో ప్రపంచం మహా మారిపోతుం దని అనుకున్నారు. కాలాంతరాలవంల అది సాధ్యంకాలేదు. కాని దానిప్రభావం ప్రపంచంమీద పడింది. ఒకనూత్న ఆర్థిక పంథానను సరించి తూర్పున అనేక రాజ్యాలు వర్ధిల్లినవి. కాని పడమటికి అది ఆ తత్వం వ్యాపించలేకపోయింది.

ఇందులో యువలోకం మేధావివర్గం కదలివచ్చి విజృంభించగా రెండవఫ్రెంచి మహా విప్లవం వచ్చిందన్నారు. ఇప్పుడు నడిచేది మూడవది. దీనికి కొన్ని చిన్న రాజ్యాలు - లోగడనే నాంది పల్కినవి. ఆస్ట్రియా, డెన్మార్క్, నార్వే, స్వీడన్, సింగపూర్ (మెక్సికోను కూడా కల్పుకోవచ్చును) సీమలలో- ఫ్రెంచి.రష్యా విప్లవాల మేలికలయిక పడమటిదిక్కు విజృంభించిన ప్రజాస్వామ్య పందాను ఇముడ్చుకుని-ఇంతవరకు ఆదర్శప్రజారాజ్యాలుగా వర్ధిల్లినవి

-రాగవ 11 వ పేజీలో




అయినప్పటికీ, మార్కెట్లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.
ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షించబడినవి.
మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మరియు ట్రాన్సిస్టర్ కోసం.
నిర్మాత, ఇండో నేషనల్ లిమిటెడ్.

# భూసారం పెరిగితేనే దిగుబడి పెరుగుతుంది!

మానవ మనుగడకు తప్పని సరైన పైరు మొక్కల పెరుగుదల. భూసారం మీదఆధారపడి వుంటుంది పైర్లకు సాధారణ దిగుబడిని ఇవ్వగల శక్తిని భూసార శక్తి అంటారు. ఇది నేలలోని అనేక పరిస్థితులపై ఆధారపడి వుంటుంది. పైరుకు కావలసిన పోషక పదార్థాలు పైరుకు అందేరూపంలో, తగిన మోతాదులలో వుండడం, నేలలోని సూక్ష్మ క్రిముల 13పోషకపదార్థాలను మొక్కలకు భూమి అందిస్తుంది. విత్తనం నాటినప్పటినుంచి పంటపండేవరకు మొక్క పెరుగుదలలోని వివిధ దశలలో ఈ పోషకపదార్థాలు కీలకమైన పాత్రవహిస్తాయి.

## అధికదిగుబడి రకాలవల్ల నేలకు అధికనష్టం!

మొక్కలకు ప్రదాన పోషకపదార్థాలు

కీర్తి వెంకయ్య, డాక్టర్ పి. ఎస్. మూర్తి

స్థాయి సమంగావుండి మొక్కలకు పోషక పదార్థాలు మాత్రమే అందించి, ఇతర హానికర పదార్థాలు నివారించ గల్గడం వంటి వాటిమీద భూసారం ఆధారపడి వుంటుంది.

మొక్కలకు ప్రధానంగా 16 పోషక పదార్థాలు కావాలి. పీటిలో కర్బన్, హైడ్రోజన్, ఆక్సిజన్‌లను మొక్కలు నీటి ద్వారా, గాలిద్వారా గ్రహించుకొంటాయి. నత్రజని,భాస్వరం, పొటాషియం, సల్ఫర్, కాల్షియం, మాంగనీస్, జింకు వంటి ఇతర నత్రజని, భాస్వరం, పొటాషియం. ఇవి చాలాఎక్కువ మోతాదులో కావాలి. ఐతే, అధికదిగుబడిరకాలు సాగుచేసే నేలల్లో ఇవి తరచు ఎక్కువగా లోపిస్తుంటాయి. అధికదిగుబడిరకాలు పోషకపదార్థాలను తక్కువ కాలంలో, ఎక్కువగా ఉపయోగించడంవల్లఈలోపంఏర్పడుతుంది. రసాయనిక ఎరువులు వాడడంద్వారా ఈ లోపాన్నినివారించుకోవలసివుంటుంది. ఇవేగాక, మిగిలిన పోషకపదార్థాలుకూడా మొక్కలపెరుగుదలకు అత్యంతావశ్యకం, వీటిలో ఏ ఒక్కటి భూమిలో లోపించినా, దిగుబడి తగ్గిపోతుంది.

## భూసారం పెంచితే దిగుబడి పెరుగుతుంది!

పోషక పదార్థాల లోపాన్ని నివారించ డానికి, ప్రతిరైతు ముందుగా తన నేలలో ఏ పదార్థం తక్కువగా వుందో తెలుసుకోవాలి. దానిని బట్టి, అధిక దిగుబడి సాధించడానికి ఏఏ నేలలో ఏఏ ఎరువులు ఎంతెంత వేయాలో నిర్ణయించుకోవాలి. ఆ పద్ధతిలో భూసారాన్ని క్రమంగా వుంచు కోగల్గితే దిగుబడికూడా పెరుగుతుంది.

## మట్టి నమూనాలు తీసేపద్ధతి

భూసారాన్ని తెలుసుకోవడానికి మట్టి నమూనాలుతీసి భూసార పరీక్షాకేంద్రాలకు పంపాలి. ఈ కేంద్రాలు ప్రతిజిల్లాలోనూ వున్నాయి పరీక్షకర్వాత, శాస్త్రవేత్తలు ఇచ్చే సలహాలప్రకారం ఎరువులు వాడాలి.

పరీక్షకోసం మట్టినమూనాలు, ప్రతి ఎకరాలో పది. పదిహేనుచోట్ల తీయాలి. నేలలో 9 అంగుళాలలోతుత్రవ్వి నమూనా తీయాలి. భూములసారమంతా ఒకరకంగా

—కొరవ 10 వ పేజీలో



డాక్టర్ మోహన్ - శేషుకుమారి
వీరి వివాహం నెల్లూరులో 13 తేది జరిగింది.

# పెండ్లిండ్లు

## హైదరాబాదు పెండ్లి

స్వాతంత్ర్యోద్యమం మొదలుసర్వోదయంవరకుపయనించినరాజకీయయోధుడు, అభ్యుదయశీలి, ప్రసిద్ధ పత్రికా రచయిత, నిష్కల్మష హృదయుడు, నిరాడంబర నిష్కామ ప్రజాసేవకుడు, నెల్లూరీయుడు శ్రీ వుంది జగన్నాథం తనయ లలితకు; విజయవాడ శ్రీ నండూరి ఆనంద వెంకట సుబ్బారావు తనయుడు రత్నాకరరావుకు 16 తేది ఉదయం హైదరాబాదులో వధువు ఇంట వివాహం జరిగింది.

బహుళ సంఖ్యలో హాజరైన అతిథులనుచూస్తే. జగన్నాథంగారు ఇంత సర్వజన ప్రియుడా అనిపించింది. జగన్నాథంగారిలోని ఆప్యాయత, ఆత్మీయత చూచినపుడు పెద్దలరోజులుగుర్తుకొచ్చాయి.

## 'రాధామాధవ'లు

మాజీ ఎం. ఎల్. సి.. 'రాధామాధవ' జంటథియేటర్ల యజమాని, మాన్యమిత్రుడు శ్రీ దేగా రామగోపాలరెడ్డి తనయ, అంటే 'నెల్లూరు రాజాజీ', రిటైర్డ్ పొలిటీషియన్ శ్రీ బెజ్జపాటి రామరెడ్డి దౌహిత్రి, శేషకుమారికి; పొదలకూరు డాక్టర్ శ్రీ పెన్నా సుధాకరరెడ్డి సోదరుడు, ఎం బి.. బి.ఎస్. పట్టభద్రుడు మోహన్‌కు 13 తేది టి. టి. డి. కళ్యాణమండపంలో పరిణయం జరిగింది.

## చెక్కిన బొమ్మలు!

రాజకీయ ఆశలు కలిగిన కంట్రాక్టరు. సంస్కారవంతుడైన యువకుడు శ్రీ దేగా నారసింహారెడ్డికుమార్తె అరివేణి(పద్మ)కు, మద్రాసు- శ్రీ ఎం, డి రాంజీరెడ్డి కుమారుడు, అంటే నల్లపరెడ్డి సోదరుల మేనల్లుడు ప్రేమకుమార్‌కు 19 తేది నెల్లూరులో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో పెండ్లి జరిగింది.

ఎందులోనూ ఆడంబరంలేదు: హోలు వెల్తిలేదు, జనం తొక్కిడిలేదు: చక్కగా వుజ్జింది పెండ్లి. ఎత్తులోతప్ప ఒకరినొకరు తీసిపోరు అబ్బాయి అమ్మాయి. చెక్కిన శిల్పాలనుకోండి!

## ఐ. ఎ. ఎస్. వివాహం

వెన సింహపురి ప్రథమపౌరుడు, రిటైర్డ్‌డిప్యూటీకలెక్టరు, మితభాషి శ్రీ శ్రీరాం మాలకొండయ్య కుమారుడు. మధ్యప్రదేశ్‌లోకాలోలు ఐ.ఎ.ఎస్. ఆఫీసరుగా వున్నఎస్.వి ప్రకాశ్‌కు;ఢిల్లీలో యు.జి.సి.

—కొరవ 8 వ పేజీలో

ఆ చిరునవ్వు వెనక రహస్యం ?

మంచి అలవాట్లు మరి! మహికో పరిశోధనలో రూపొందించబడిన సంకర విత్తనాలే కావాలని కోరుకోవడంలాంటి అలవాట్లు, మహికో సంకర విత్తనాలతో పొలంనిండా పంటలు, జేబునిండా లాభాలు—నోటినిండా చిరునవ్వులు. మంచిలో మంచివి కొనండి—మహికో విత్తనాలు కొనండి.



ఉత్తమ విత్తనములు
mahyco®
విత్తనములు

తొందరగా పంటకు వచ్చే, ఎక్కువ పంటనిచ్చే, బూజు పట్టడం ఎదుర్కొనే
mahyco®
ఎమ్ బి ఎచ్-110
సంకర సజ్జలు

విప్లవాత్మకమైన ప్రత్తి పంటకోసం
mahyco®
ఎమ్ సి ఎచ్-1
ఎమ్ సి ఎచ్-11
సంకర ప్రత్తి

కేవలం 110 రోజుల్లో వచ్చే మంచి మొక్కజొన్న పంటకోసం
mahyco®
ఎమ్ ఎమ్ ఎచ్-1
సంకర మొక్కజొన్నలు

బ్రహ్మాండమైన జొన్న పంటకోసం
mahyco®
ఎమ్ ఎస్ ఎచ్-33
ఎమ్ ఎస్ ఎచ్-37
సంకర జొన్నలు.



మహారాష్ట్ర
హైబ్రిడ్ సీడ్స్
కం. లిమిటెడ్
పోస్టు బాక్సు నం. 27,

HTM 4 BAY-8001-TEL

హెచ్చరిక! మోసపోవద్దు!!

BLUE STAR

మా బ్లూస్టార్ కంపెనీ ముద్రతో మార్కెట్‌లో నకిలీ వోల్టేజి స్టెబిలైజర్లు కొందరు స్వార్థపరులు అమ్ముచున్నారు. అటువంటివికొని మోసపోవద్దు

: నెల్లూరులో ఆథరైజ్డు స్టాకిస్టు :

ఎంపైర్ ఫ్రిజ్

రాధా థియేటర్ ప్రక్కన
జొన్నలగడ్డవారి వీధి
నెల్లూరు-1.

